WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 82 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 1 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
దినపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 97009 59506



## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

- అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని పిలుపు
- పాకిస్థాన్‌ను జవాబుదారి చేయాలని భారత్ డిమాండ్- పీవోకేలో 40మంది పౌరులు మృతి చెందారన్న భారత్
- మరెంతోమంది గాయపడ్డారని భారత్ ఆందోళన

# మీ పెట్టుబడులకు రక్షణ

- వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం
- ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- సీఐఐ ఉత్తరాది ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించాం



హైదరాబాద్

పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఉత్తరాది ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడులకు రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు శుక్రవారం భేటీ అయ్యారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్‌రోడ్డు, ఫార్మా, ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తరలివచ్చాయని సీఎం తెలిపారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో కొన్ని పాలసీలు ప్రవేశపెట్టారని.. వాటిని కొనసాగిస్తూనే తాము సరికొత్త పాలసీలు తీసుకువచ్చామని చెప్పారు. రాష్ట్రంలో - మిగతా7లో



## మరోసారి ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

- నవంబరు 30 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించేందుకు అవకాశం
- ఛార్జీలు 25 శాతం రాయితీతో చెల్లించే అవకాశం
- దరఖాస్తు రిజెక్టైతే ప్రాసెసింగ్ ఛార్జీలు మినహా 90 శాతం తిరిగి చెల్లించనున్న ప్రభుత్వం

హైదరాబాద్

అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ రాయితీ గడువును రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. నవంబరు 30 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజులు, ఛార్జీలు 25 శాతం రాయితీతో చెల్లించేందుకు అవకాశం కల్పిస్తూ మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల 67 వేల 107 మంది దరఖాస్తు - మిగతా7లో



## "కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే- అమిత్ షాతో రాజీనామా చేయించండి"

- నీట్ లీకేజీ నిరసనకారులపై మోదీ సర్కార్‌వి కక్షసాధింపు చర్యలు
- మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు

## సరికొత్త శిఖరాలకు భారత్- యూకే వ్యూహాత్మక భాగస్వామ్యం

- ఇరు దేశాల ప్రధానుల ఫోన్ సంభాషణ
- బ్రిటన్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆండీ బర్న్‌హామ్‌తో ఫోన్‌లో మాట్లాడిన భారత ప్రధాని మోదీ
- ఇరు దేశాల మధ్య ఈ నెలలోనే అమల్లోకి వచ్చిన చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- వ్యాపారాలు, కార్మికులు, వినియోగదారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది



## తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు తేదీ మరోసారి పెంపు

- తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు తేదీ మరోసారి పొడిగించిన ఈసీ
- ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు
- రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తి
- ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయినప్పటికీ, ఓటర్లు వాటిని నింపి ఇవ్వాల్సి ఉంది
- ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) గడువు తేదీని ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి పొడిగించింది. ఆగస్టు3వ తేదీతో పూర్తి కావాల్సిన ఎన్యూమరేషన్ ప్రక్రియను ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయినప్పటికీ, ఓటర్లు వాటిని నింపి ఇవ్వాల్సి ఉంది. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది. జూన్ 25వ తేదీ నుంచి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్? పూర్తయినట్లు ఈసీ తెలిపింది. హైదరాబాద్ నగరంలో 56.31 శాతం, రంగారెడ్డి జిల్లాలో 63.43 శాతం ఎన్యుమరేషన్ పూర్తయినట్లుగా ఎన్నికల సంఘం వెల్లడించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37శాతం - మిగతా7లో




## ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తగ్గనున్న వర్షాలు

- దక్షిణాదిలో 125 ఏళ్లలో లేనంతగా పెరిగిన రాత్రి ఉష్ణోగ్రతలు!
- దేశంలో మలిదశ రుతుపవన వర్షాలు సాధారణం కంటే తక్కువే
- వాతావరణ శాఖ అంచనా
- "ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు

## రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ షురూ

- రాష్ట్రంలో ప్రారంభమైన ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ
- తహశీల్దార్, మీ సేవా కేంద్రాల్లో ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇస్తారన్న ఉపముఖ్యమంత్రి భట్టి
- కుటుంబ సమాచారం, సభ్యుల వివరాలతో సర్టిఫికెట్ జారీ
- భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో ఫ్యామిలీ రిజిస్టర్ కీలకంగా మారే అవకాశం




హైదరాబాద్

రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తహశీల్దార్, మీ సేవా కేంద్రాల్లో ఫ్యామిలీ ధ్రువపత్రాలు ఇస్తారని ఆయన తెలిపారు. కుటుంబ సమాచారం, సభ్యుల వివరాలతో సర్టిఫికెట్ జారీ చేస్తారని వెల్లడించారు. ఫ్యామిలీ సర్టిఫికేట్ అన్ని చోట్ల చెల్లుతుందని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం రేషన్‌కార్డుల్లోని సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకోనున్నారు. పౌర సరఫరాలశాఖ డేటాను రెవెన్యూశాఖ తీసుకోనుంది. ఫ్యామిలీ రిజిస్టర్ డిజిటల్ రూపంలో ఉంటుంది. ప్రతీ కుటుంబానికి గుర్తింపు కార్డును ఇస్తారు. రేషన్ కార్డు నంబరునే ఫ్యామిలీ రిజిస్టర్ ఐడెంటిఫికేషన్ నంబర్ (ఫ్రిన్)?గా ఇవ్వాలని యోచిస్తున్నారు. రిజిస్టర్‌లో ప్రతి కుటుంబానికి రిజిస్టర్ ఐడెంటిఫికేషన్ నెంబరు, కుటుంబ యజమాని, - మిగతా7లో



## పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

- రూ.4.51లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూ.3.15 లక్షల కోట్లు కేటాయింపు
- ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36,441 కోట్లు
- 'పీఎం కిసాన్' పథకం ద్వారా ఇప్పటివరకు 23 విడతల్లో మొత్తం 4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సహాయం

# 40 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

**తెలుగు జ్యోతి హైదరాబాద్, జూలై 31 (న్యూస్):**

ఈఎస్ఐ హాస్పిటల్‌లో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా 40 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన శ్రీమతి జె. సద్గుణకు టి.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఈఎస్ఐ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం హబ్సిగూడలోని కినారా గ్రాండ్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, శ్రీమతి సద్గుణ అందించిన సేవలను కొనియాడి, వారి పదవీ విరమణ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు శ్రీ కోలా వాసు, సలహాదారు శ్రీ ఎస్.ఎన్. మొహతాదా, ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ ఘౌసుద్దీన్ జాఫ్రీ, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ పి. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీ టి. శ్రీనివాస్, శ్రీ సి. సత్యనారాయణ, శ్రీ జి. వంశీధర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీమతి కె. చందన, కార్యవర్గ సభ్యులు శ్రీ జె. క్రాంతి కుమార్, శ్రీ అఖిలన్, శ్రీ జయంత్, శ్రీ ఎన్. యాదగిరి, శ్రీ ఎం. శరత్ చంద్రతో పాటు యూనియన్ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ పొందిన శ్రీమతి సద్గుణను ఘనంగా సన్మానించారు.






## శాకాంబరి ఉత్సవాల్లో పాల్గొన్న యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్



**తెలుగుజ్యోతి శేర్లింగంపల్లి, జూలై 31:**

శేర్లింగంపల్లి శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శాకాంబరి ఉత్సవాల్లో యాదవ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రఘునాథ్ యాదవ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రఘునాథ్ యాదవ్‌కు ఘనంగా అతిథి సత్కారం నిర్వహించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్, రాజమోహన్ రావు, ఓబుల్ రెడ్డి, నాగరాజు యాదవ్, వెంకటేశ్వర్లు, వెంకటరామయ్య, అనంత రెడ్డి, సన్నీ యాదవ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఘనంగా మున్నూరు కాపు సంఘం బోనాల ఊరేగింపు.

**బోనాల ఊరేగింపు ప్రత్యేక పూజలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్.**

**తెలుగు జ్యోతి దినపత్రిక జులై 31 సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో ఆషాడ మాసం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి తనయుడు చింతా సాయినాథ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఊరేగింపు పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ళు, సాంప్రదాయ కళాకారులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు చింత సాయినాథ్ భక్తులతో కలిసి ఉత్సాహంగా చిందులు వేస్తూ బోనాల సంబరాల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చీల మల్లన్న, నగేష్ రాజు ,పవన్, మున్నూరు కాపు సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**గాదగోని రవి**
**ప్రభుత్వం ప్రకటించిన పథకాల అమలుకు ఎంసిపిఐ(యు) పోరాటాలు**
**దేశ సమైక్యతకు విఘాతంగా బీజేపీ పాలన: ఎన్. చంద్రశేఖర్**

**మియాపూర్, జూలై 31 (తెలుగుజ్యోతి):**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి విమర్శించారు. మియాపూర్‌లోని ముజాఫర్ అహ్మద్ నగర్‌లో శుక్రవారం నిర్వహించిన ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ స్థాయి పార్టీ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లోనూ మధ్యతరగతి కాలనీలు, పేద ప్రజల మురికివాడల్లో మౌలిక సమస్యలు యథాతథంగా ఉన్నాయని అన్నారు.
వర్షాకాలం వస్తే నగరం జలమయం కావడం, ట్రాఫిక్ సమస్యలు, ఇంటి పట్టాలు, ఇంటి నంబర్లు, ఇళ్ల స్థలాల సమస్యలు, మౌలిక వసతుల కొరత వంటి అంశాల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిరంతర ఉద్యమాలు లేకపోవడం వల్లే సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర ప్రజా సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలు, ప్రజారోగ్య అంశాలపై ఎంసిపిఐ(యు) భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వాటిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశ సమైక్యతకు, సమగ్రతకు బీజేపీ పాలన విఘాతంగా మారిందని ఆరోపించారు. ప్రజల సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ, దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. మతోన్మాద, మనువాద విధానాలతో ప్రజల ఆలోచనలను ప్రభావితం చేసే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎంసిపిఐ(యు) ఉద్యమాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శులు తుడుం అనిల్ కుమార్, జి. మల్లేష్, అంగడి పుష్ప, పి. భాగ్యమ్మ, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్, యార్లగడ్డ రాంబాబు, బి.కె. నారాయణ, జి. శివాని, బి. విమల, డి. రంగస్వామి, జి. లలిత, బి. యాదగిరి, ఎస్. రాజు, పి. శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.






# దీప్ మేళా 2026 -ఘన విజయం

**తెలుగు జ్యోతి జూలై 31 హైదరాబాద్ :**

దీప్శిక మహిళా క్లబ్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన నిధుల సేకరణ ప్రదర్శన "దీప్ మేళా 2026" జూలై 31, ఆగస్టు 1 మరియు 2 తేదీల్లో విజయవంతంగా నిర్వహించబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు, ఎగ్జిబిటర్లు, స్పాన్సర్లు, దాతలు విశేషంగా పాల్గొని ఈ ప్రదర్శనకు అపూర్వ ఆదరణను అందించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శనలో ఫ్యాషన్ దుస్తులు, ఆభరణాలు, గృహాలంకరణ వస్తువులు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు, హస్తకళలు, బహుమతి వస్తువులు, అలాగే ఆకట్టుకునే ఫుడ్ కోర్ట్ సందర్శకులను అలరించాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు, కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు, విస్తృతమైన వినియోగదారులను చేరుకునేందుకు ఈ మేళా చక్కటి వేదికగా నిలిచింది. దీప్ మేళా 2026 ద్వారా వచ్చిన ఆదాయాన్ని కన్యా గురుకుల్ హైస్కూల్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యా మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించనున్నారు. ఈ విద్యాసంస్థను దీపశిఖ మహిళా క్లబ్ 1987 నుంచి నిర్వహిస్తోంది. విద్య, సామాజిక సేవ పట్ల క్లబ్ చూపుతున్న నిరంతర అంకితభావంతో దాదాపు 1,400 మంది విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తోంది.
ఈ సందర్భంగా దీపశిఖ మహిళా క్లబ్ ఎగ్జిబిటర్లు, స్పాన్సర్లు, సందర్శకులు, వాలంటీర్లు, మీడియా భాగస్వాములు, శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. వారి సహకారం, భాగస్వామ్యంతోనే దీప్ మేళా 2026 ఘన విజయాన్ని సాధించిందని పేర్కొంది. అలాగే దీప్ మేళా కమిటీ సభ్యులైన శ్రీమతి అనితా గోయల్, శ్రీమతి చిత్రా అగ్రవాల్, శ్రీమతి బబితా జభక్, శ్రీమతి జయా దాగా, శ్రీమతి మధు జైన్, శ్రీమతి పద్మా సుల్తానియా, శ్రీమతి శోభా బన్సాల్ చేసిన అంకితభావంతో కూడిన కృషిని క్లబ్ ప్రత్యేకంగా అభినందించింది. క్లబ్ కార్యవర్గ సభ్యులైన అధ్యక్షురాలు శ్రీమతి సంగీతా జైన్, ఉపాధ్యక్షురాలు శ్రీమతి భావనా సంగి, కార్యదర్శి శ్రీమతి మీనాక్షి ఖురారియా, ఖజాంచి శ్రీమతి శివానీ తిబ్రేవాల్, సంయుక్త కార్యదర్శి శ్రీమతి మమతా భండారి, సభ్యురాలు శ్రీమతి దీపా దిండయాల్, తక్షణ మాజీ అధ్యక్షురాలు (ఖ్రా) శ్రీమతి ప్రియాంకా బహేతి, సలహాదారు శ్రీమతి రాధికా మలాని, అలాగే క్లబ్ సభ్యులందరి సమిష్టి కృషి, సేవాభావం, అంకితభావంతో దీప్ మేళా 2026 చిరస్మరణీయ విజయంగా నిలిచిందని క్లబ్ పేర్కొంది.








తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం.. పాలకులకు పట్టింపు లేదా?





**చెరువులు, నాలాలు, మ్యాన్‌హోళ్ల వద్ద భద్రతా ౦ చర్యలు చేపట్టాలని బీఆర్‌ఎస్ నేతల డిమాండ్**
**గల్లంతైన బాలయ్య ఆచూకీ గుర్తించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని విమర్శ**

**శేరిలింగంపల్లి, జూలై 31 (తెలుగుజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా అమాయక ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, అల్లఉద్దీన్ పటేల్, మిద్దెల మల్లారెడ్డి, పొట్ట నరేందర్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, సంగారెడ్డి, జనార్దన్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ రైల్వే అండర్‌పాస్ సమీపంలోని ప్రమాదకర నాలాలో పడి గల్లంతైన బాలయ్య (70) ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం ప్రభుత్వ యంత్రాంగం ఘోర వైఫల్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

**ప్రతి వర్షాకాలం ప్రజలకు ప్రాణసంకటమే**

నియోజకవర్గంలో వర్షాకాలం వచ్చిన ప్రతిసారీ తెరిచి ఉన్న నాలాలు, మ్యాన్‌హోళ్లు, చెరువుల వద్ద సరైన రక్షణ చర్యలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన విషాద ఘటనల నుంచి కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు.

**ప్రకటనలకే పరిమితమైన చర్యలు**

ఘటన అనంతరం జీహెచ్‌ఎంసీ, పోలీసులు, ఎన్డీఆర్‌ఎఫ్, హైడ్రా అధికారులు గాలింపు చర్యలు చేపట్టామని చెబుతున్నప్పటికీ, నాలుగు రోజులైనా గల్లంతైన వ్యక్తిని గుర్తించలేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ ఫలితాలు లేకపోవడం విచారకరమన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడల్లా నాలాల వెంట రైలింగ్‌లు ఏర్పాటు చేస్తామని, శాశ్వత భద్రతా చర్యలు చేపడతామని ప్రకటించే ప్రజాప్రతినిధులు ఆచరణలో విఫలమవుతున్నారని దుయ్యబట్టారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధిత కుటుంబాలను పరామర్శించడం, ఫొటోలకు పరిమితమయ్యే రాజకీయ సంస్కృతికి స్వస్తి పలకాలన్నారు.బాలయ్య ఆచూకీని తక్షణమే గుర్తించి, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, భవిష్యత్తులో నాలాలు, మ్యాన్‌హోళ్లు, చెరువుల వద్ద శాశ్వత భద్రతా చర్యలు చేపట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎం.డి. సలీం, శ్రీనివాస్ రెడ్డి, రాములు, చారి, చందర్ రావు, శభన, అంజి యాదవ్, అనంత రెడ్డి, రాజశేఖర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వింగ్ అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయాలి**
**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశం**

**భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):**




గోదావరి వరదల పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శు క్రవారం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ స్లూయిస్, గోదావరి కరకట్ట, స్నాన ఘాట్లు, వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరిలో వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నందున జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి స్నాన ఘాట్లు నదీ తీర ప్రాంతాలు లోతట్టు గ్రామాలు ఇతర పర్యాటక ప్రాంతాల్లో గస్తీని మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను గోదావరిలోకి అనుమతించవద్దని సెల్ఫీలు వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారుల వివరాలను సేకరించి వరద ఉధృతి తగ్గే వరకు ఎవరూ నదిలో చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న డిడిఆర్ఎఫ్ బృందాలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు ప్రతి పోలీసు వాహనంలో లైఫ్ బోయ్‌లు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర విపత్తు నిర్వహణ పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అత్యవసర సమాచారం ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంతమైన సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికారులు ఎస్‌డీఆర్‌ఎఫ్ , డీడీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

# వాకింగ్ చేయండి ఆరోగ్యంగా ఉండండి

**సింగరేణి ఏరియా జీఎం శాలెం రాజు**
**రామవరం గణేష్ చమన్ వద్ద వాకింగ్ ట్రాక్ ప్రారంభం**

**భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):**




సింగరేణి కార్మికుల ఉద్యోగుల వారి కుటుంబాల ప్రజల ఆరోగ్యం కొరకు వ్యాయామానికి సంబంధించిన వసతులను సింగరేణి ఆధ్వర్యంలో కల్పించడం జరుగుతుందని సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని రామవరం గణేష్ చమన్ వద్ద సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్మించిన 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ ను జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి సంస్థ ఈ వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో నిత్య నడక (వాకింగ్) కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ ట్రాక్ ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ప్రజలు యువత మహిళలు వృద్ధులు నిత్యం వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్వో టు జీఎం ఎం.గోవిందరావు, సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎం(సివిల్)సి. హెచ్. రామకృష్ణ, కె.రాజారాం, ఏరియా ఇంజనీర్ వి.రామకృష్ణ, డిజిఎం(ఈ అండ్ ఏం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఇతర విభాగ అధికారులు, సింగరేణి ఉద్యోగులు స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్..






**తెలుగు జ్యోతి న్యూస్ 31 జులై సంగారెడ్డి ప్రతినిధి.**

ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకొని తిరిగి ప్రజల మధ్యకు వస్తారని ఆశతో ఎదురు చూశాం. కానీ ఆయన ఇక లేరని విషాద వార్తను జీర్ణించు కోవడం ఎంతో బాధాకరం అని చింత ప్రభాకర్ తెలియజేశారు. ప్రజా జీవితంలో నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషిచేసిన నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి చిరస్మరణీయులు, వారి సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు అన్నారు. భగవంతుడు వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, ఈ తీరని దుఃఖాన్ని భరించే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు అభిమానులకు ప్రసాదించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామన్నారు

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**తెలుగు జ్యోతి న్యూస్ 31 జులై సంగారెడ్డి ప్రతినిధి.**



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలకు సంబంధించిన పలు కీలక అంశాలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణ తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. గ్రామంలో ప్రస్తుతం స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున సర్వేనెంబర్ 14 9 లోని ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం రెవెన్యూ శాఖలో చాలా లాంగ్ పెండింగ్లో ఉన్న వివిధ దరఖాస్తులు, భూ సంబంధిత సమస్యల పరిష్కారం పురోగతిపై జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వినతులపై జిల్లా కలెక్టర్ ప్రతి జాయిన్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాభారతి, నాయకులు మధుసూదన్ రెడ్డి, చీల మల్లన్న, లక్ష్మారెడ్డి, మజీద్, ఏం విటల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎంపీడీవో బాల్‌రెడ్డికి ఘన సన్మానం

**చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్**

**తెలుగు జ్యోతి న్యూస్‌షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 31:**




మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎంపీడీవో బాల్‌రెడ్డిని చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ సేవలో బాల్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలు ఆదర్శప్రాయమని, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బండోనిగూడ సర్పంచ్ జట్ట కుమార్ కురుమ, బుగ్గోనిగూడ మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు ముదిరాజ్, రంగాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొని బాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై సమరశంఖం పూరించాలి

ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు మండల-పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యుల సమావేశం శుక్రవారం పాల్వంచలోని సిపిఐ కార్యాలయం 'సిఆర్ భవన్'లో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలు కార్మికులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో కేంద్రం విఫలమైందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక హక్కులను పరిరక్షించడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మకాన్ని పెంచేందుకు బ్యాలెట్ పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన పోరాటం చారిత్రాత్మక విజయంగా ముగియడం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్బంధాలకు బెదరకుండా మొక్కవోని దీక్షతో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడి తమ డిమాండ్లను సాధించుకున్న యువత పట్టుదలను ఆయన కొనియాడారు. దేశ యువత పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగిరాక తపలేదుని జెంజి ఉద్యమం చరిత్రలో ఒక మైలురాయి అని అన్నారు.






దళిత ఆదివాసీలపై జరుగుతున్న అకృత్యాలు దాడులను అరికట్టాలని పేదలకు సార్వత్రిక విద్య వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర పరిధిలోని ఈ ప్రధాన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వారిని చైతన్యపరచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 14 వరకు పార్టీ ఆధ్వర్యంలో 'ప్రజా చైతన్య యాత్రలు' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**జిల్లా రైతాంగానికి సీతారామ జలాలు దక్కాలి..**

సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లా రైతాంగానికి సాగు జలాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పాల్వంచలోని 'సిఆర్ భవన్'లో శుక్రవారం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల-పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా అర్హులైన రైతులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. నిరుపేదలకు ఇళ్లు, స్థలాలు కేటాయించడంలో తీవ్ర వైఫల్యం చెందిందని, ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. పాల్వంచలో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, స్కీం వర్కర్ల జీవితాలతో ఆటలాడకుండా ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం సరికాదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా ఆగష్టు 6 నుండి 12 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఫహీం, ముప్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలి

భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ సూచన

గోదావరి వరద పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ప్రజల సహాయార్థం 24 గంటలు ఫ్లడ్ కంట్రోల్ రూమ్ సేవలు అందుబాటులో ఉన్నాయని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి శుక్రవారం భద్రాచలం వద్ద గోదావరి వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదట విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ వద్ద వరద నీటి పారుదల పరిస్థితి మోటార్ల పనితీరును ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీరు వేగంగా బయటకు వెళ్లేలా మోటార్లను నిరంతరం నిర్వహించాలని ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కరకట్టపై నుంచి గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్ స్నానఘాట్ల వద్ద పరిస్థితిని సమీక్షించారు. గోదావరిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను అనుమతించరాదని ప్రమాద ప్రాంతాల వద్ద నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని పోలీసు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిపై గోదావరి వరద నీరు ఎక్కడ వరకు చేరిందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం వేగంగా





పెరుగుతోందన్నారు. శుక్రవారం గోదావరి నీటిమట్టం 48.00 అడుగులకు చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11,44,645 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోందని నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆలస్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు తరలించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు ఆహారం విద్యుత్ పారిశుధ్యం వైద్య సేవలు మహిళలు చిన్నారులు వృద్ధులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ పోలీసు ఇరిగేషన్ పంచాయతీరాజ్ మున్సిపల్ వైద్య విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వచ్చే ప్రతి సమాచారంపై వెంటనే స్పందించి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఫోన్: 08744-241950, వాట్సాప్: 9392919743 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగరాదని సెల్ఫీలు వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను లేదా 100 నంబర్‌కు సమాచారం అందించి పోలీసు సహాయం పొందాలని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో సమన్వయంతో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ ఎస్సీ మహేశ్వర రావు, దేవస్థానం ఈవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ రామకృష్ణ, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, డిడి ఆర్ఎఫ్ అధికారులు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

బోరుబావికి కొత్త మోటర్ ఏర్పాటు చేసిన సర్పంచ్ కొమ్ము కృష్ణ

తెలుగు జ్యోతి న్యూస్

షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 31:

నందిగామ మండల కేంద్రంలోని 6వ వార్డులో వార్డు సభ్యుడు శివగళ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో మంచినీటి బోరుబావికి కొత్త మోటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ, వర్షపు నీటిని వృథా కాకుండా సంరక్షించడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు.ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ తరఫున అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు శివగళ్ల ప్రవీణ్, శివగళ్ల సురేష్, శంకర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశమోని రామచంద్రి, ఎర్రగారి రమేష్, అభిరామ్, కొమ్ము సాయి, యాదయ్య, నరేష్, గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ప్రజల సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం





కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర వికాసానికి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రపురం - అనిశెట్టిపల్లి గ్రామాల మధ్య గల ముర్రేడు వాగుపై రూ.7.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రేగళ్ల ప్రాంతంలోని మున్యాతండా - పెద్దతండా గ్రామాల మధ్య గంగమ్మగుడి వాగుపై రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే మరో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం గ్రామాల మధ్య అనుసంధానాన్ని పెంచడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గ్రామీణ ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణలో ఎక్కడా రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు సత్వర రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంపిడివో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో సుస్మిత, తహశీల్దార్ శిరీష, అధికారులు రఘురామయ్యా, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, రత్నకుమారి, సర్పంచులు అంజలి, పూర్ణ, హాతిరామ్, వీరబాబు, దేవరగట్ల రాంబాబు, సపావట్ రవి, జర్పుల ఉపేందర్, గోవిందు, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, ఎల్లావుల ఉపేందర్, బైకాని కృష్ణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కవితతో కేబుల్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల భేటీ..



సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తానన్న హామ

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : జూలై 31

టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కేబుల్స్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత అసోసియేషన్ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఒక్కో సభ్యునితో ప్రత్యేకంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. రానున్న రోజుల్లో తమ పార్టీకి మీడియా సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో కూడా మీ అందరి సహకారం కొనసాగాలని సభ్యులను కోరారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామల వెంకటేష్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మీడియా అక్రెడిటేషన్ కార్డుల జారీ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఈ సమస్య పరిష్కారానికి తన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన కల్వకుంట్ల కవిత, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా తన వంతు సహకారం అందిస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కేబుల్ యూనియన్ అధ్యక్షుడు శ్యామల వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, పర్వేజ్, మొహమ్మద్ అలీ, వజీర్ అహ్మద్, కామేశ్వరరావు, సిటీ ఇన్‌చార్జ్ లవ్ కుమార్, సద్దాం, సాయి రాగాల ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతికి కిలక బాధ్యతలు

**కడప :** వైసీపీలో అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఆయన నాయకత్వమే ప్రధాన బలంగా నిలిచింది. పార్టీ విజయాలు, పరాజయాలు, రాజకీయ నిర్ణయాలు అన్నీ కూడా జగన్ చుట్టూనే తిరిగాయి. అయితే మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్టీ నిర్వహణలో మరో కీలక నాయకత్వం అవసరమనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.గతంలో విజయసాయిరెడ్డి పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించారని భావించేవారు. ఆయన పార్టీకి దూరమైన తర్వాత ఆ బాధ్యతలను సజ్జల రామకృష్ణారెడ్డి సమన్వయం చేస్తున్నారని ప్రచారం ఉన్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఇంకా మార్పులు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నేతలు కోటరీ రాజకీయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# సింగరేణికి అద్భుతమైన సేవలు అందించిన శాలెం రాజు

**ఉద్యోగ విరమణ సన్మాన సభలో వక్తలు**

**భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెమ్ రాజు సింగరేణి కంపెనీకి అద్భుతమైన సేవలు అందించాలని పలువురు వక్తలు కొనియాడారు. శాలెం రాజు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన సన్మనసభలో ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ శాలెం రాజు 38 సంవత్సరాలు సంస్థలో విధులు నిర్వర్తిస్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణ చర్యల అమలులో ఉద్యోగుల సంక్షేమంలో పోషించిన విశేష పాత్రను కొనియాడారు. షాలెమ్ రాజు మైనింగ్ ఇంజనీర్‌గా సింగరేణి సంస్థలో ప్రస్థానాన్ని ప్రారంభించి తన ప్రతిభతో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో వారు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్‌గా విజయవంతంగా సేవలందించి, అక్కడి నుండి బదిలీపై కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా విధుల్లో చేరారు. కొత్తగూడెం



ఏరియా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తన అద్భుతమైన నిర్వహణా సామర్థ్యంతో గనులలో రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంచడమే కాకుండా ఉద్యోగులతో తోటి అధికారులతో ఎల్లప్పుడూ సమన్వయం పాటిస్తూ ఏరియాను ప్రగతి పథంలో నడిపించారు. తన పదవీ విరమణ సందర్భంగా షాలెమ్ రాజు మాట్లాడుతూ సింగరేణి లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో సుదీర్ఘకాలం పనిచేసి జీఎంగా పదవీ విరమణ చేయడం కెరీర్‌లో అత్యంత సంతృప్తిని ఇచ్చిన మహత్తర ఘట్టం అని నా ప్రయాణంలో నిరంతరం సహకరించిన



యాజమాన్యానికి, తోటి అధికారులకు ముఖ్యంగా రాత్రింబవళ్లు శ్రమించే నా సింగరేణి సోదరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని పంచుకున్నారు.
ఈ వేడుకలో సహచర అధికారులు, ఉద్యోగులు ఎం. షాలెమ్ రాజు దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో సింగరేణి వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక ప్రతినిధులు ఉద్యోగులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇన్ముల నర్వ గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రూ.5.33 కోట్ల అభివృద్ధి పనులు...**
**రూ.5 కోట్లతో బస్‌స్టాండ్ మంజూరు**
**గ్రామస్తుల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే**

**తెలుగు జ్యోతి న్యూస్**
**షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 31:**

కొత్తూరు మండలం ఇన్ముల నర్వ గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి సమావేశానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించి, గ్రామస్తుల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు దశలవారీగా మంజూరు చేసి, అన్ని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమావేశంలో అధికారులు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.5.33 కోట్ల విలువైన పనులు మంజూరు కాగా, అందులో రూ.3 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. అలాగే ఇన్ముల నర్వ గ్రామానికి రూ.5 కోట్ల వ్యయంతో ఆధునిక ప్రయాణ



ప్రాంగణం (బస్‌స్టాండ్) మంజూరైనట్లు ప్రకటించారు.అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేకు పలు అభివృద్ధి వినతిపత్రాలు అందజేశారు. జేపీ దర్గా సమీపంలో గ్రామపంచాయతీ కార్యాలయ సముదాయం నిర్మాణం, జేపీ దర్గా ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, గ్రామవ్యాప్తంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, స్మశానవాటిక వద్ద డ్రైనేజీ నిర్మాణం, నూతన గ్రామపంచాయతీ భవనం, ఆధునిక వైద్యశాల ఏర్పాటు వంటి ప్రధాన డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని ప్రాధాన్యత ఆధారంగా దశలవారీగా పూర్తి చేసేందుకు



కృషి చేస్తామని గ్రామస్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ సి.హెచ్. అరుంధతి, తహసీల్దార్ ముంతాజ్, కొత్తూరు సీఐ నర్సయ్య, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ సయ్యద్ సిరాజ్, ఎస్వీ పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆగురి రవికుమార్ గుప్తా, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, వాడు సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద ఎల్కిచర్లలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ల ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**తెలుగు జ్యోతి న్యూస్‌షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 31:**

జిల్లెడుచౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన రెండు హైమాస్ట్ లైట్లను గురువారం రాత్రి ప్రారంభించారు. గ్రామ ప్రధాన కూడళ్లలో చీకట్లను తొలగించి ప్రజలకు మెరుగైన వెలుతురు అందించాలనే ఉద్దేశంతో ఈ హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, సొంత నిధులతో గ్రామాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులకు ఈ హైమాస్ట్ లైట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎల్కిచర్ల సర్పంచ్ సోని శేఖర్, కొందుర్గు మండల జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మహదేవ్‌పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మీదిగడ్డ బాబురావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ గురించి సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు.

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రభు గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్.**
**తెలుగు జ్యోతి న్యూస్ 31 జులై సంగారెడ్డి ప్రతినిధి.**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వారి పిలుపుమేరకు ఈరోజు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ గురించి సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభు గౌడ్ మరియు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు, అడిషనల్ కలెక్టర్ ఆర్ పాండు ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.విద్యార్థుల ఫీజుల బకాయిల గురించి ప్రభు గౌడ్ మరియు మల్లికార్జున్ పాటిల్ లు మాట్లాడుతూ ప్రభుత్వం సుమారు 8, వేల కోట్ల రూపాయల మేరకు ఫీజులు బకాయిలు చెల్లించాల్సి ఉంది ఈ బకాయిల మూలంగా విద్యార్థులు చాలా మానసికంగా బాధపడుతున్నారు. వారికి సర్టిఫికెట్లు కళాశాలలో ఇవ్వడం లేదు మరియు కొత్తవారికి అడ్మిషన్లు కూడా కష్టంగా అవుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తొందరలోనే ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి కృష్ణ, కార్యదర్శి ముత్య నీ శేఖర్, జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు కె ఆంజనేయులు, ఉపాధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, కొత్త గొల్ల మల్లేష్ యాదవ్, అధికార ప్రతినిధి కే సాయిలు, రవీందర్, శ్రీనివాస్, ప్రవీణ్, సభ్యులు రవీందర్ మహిళా కమిటీ కార్య నిర్వాహ అధ్యక్షురాలు మానస తదితరులు పాల్గొన్నారు.





## ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను అవమానించడం దురదృష్టకరం.. సీఎం క్షమాపణ చెప్పాలి

**: వీరారెడ్డి నరేందర్ రెడ్డి**
**తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల : జులై 31**



తెలంగాణలో లక్షలాది మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను( క్రిమినల్ వేస్ట్ )గా అభివర్ణించడం అత్యంత బాధాకరమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి, ఉద్యోగాల కోసం శ్రమిస్తున్న యువతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే యువతను నిరుత్సాహపరిచే వ్యాఖ్యలు చేయడం కంటే, వారికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వీరారెడ్డి నరేందర్ రెడ్డి పలు ప్రశ్నలు సంధించారు. జీవితంలో ఎప్పుడైనా పోటీ పరీక్ష రాశారా? ఉద్యోగ ఇంటర్వ్యూకు హాజరయ్యారా? ఏదైనా వృత్తిపరమైన సంస్థలో ఉద్యోగిగా పనిచేశారా? అని ప్రశ్నించారు.ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల సామర్థ్యాన్ని ప్రశ్నించడం కంటే, వారి ప్రతిభను గుర్తించి నైపుణ్యాలను పెంపొందించే విధానాలను ప్రభుత్వం రూపొందించాలని ఆయన కోరారు. తెలంగాణ యువతే రాష్ట్ర భవిష్యత్తని పేర్కొన్న ఆయన, యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ముఖ్యమంత్రి వెంటనే వెనక్కి తీసుకుని, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## అనారోగ్య బాధితుడికి రూ.2 లక్షల ఎల్ఓసి -- మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్‌నగర్, జూలై 31 (తెలుగు జ్యోతి న్యూస్):**

అనారోగ్యంతో బాధపడుతున్న షాద్‌నగర్ పట్టణానికి చెందిన పత్తి అంజయ్యకు మెరుగైన వైద్య చికిత్స అందేందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ.2 లక్షల ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.బాధితుడి కుటుంబ సభ్యుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, వైద్య ఖర్చుల కోసం అవసరమైన రూ.2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన సహాయ పత్రాన్ని షాద్‌నగర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుల ద్వారా లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందించిన సహాయానికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదళ్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు, బీఆర్ఎస్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి, అనుమరి రాజు, ఆవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమావేశం




**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : జూలై 31**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలో శుక్రవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గాజులరామారం ఏఈఆర్ఓ మరియు డిప్యూటీ కమిషనర్ కార్యాలయ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, అవసరమైన చోట్ల పోలింగ్ కేంద్రాల స్థాన మార్పు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, అభిప్రాయాలను అధికారులు కోరారు. ఏదైనా పోలింగ్ కేంద్రం స్థల మార్పు అవసరమైతే లేదా ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా మెరుగుదలలపై ప్రతిపాదనలు ఉంటే, వాటిని తగిన కారణాలతో లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు.ఈ సమావేశంలో గాజులరామారం ఏఈఆర్ఓ శ్రీ యు. వెంకటరాములు, డిప్యూటీ కమిషనర్ శ్రీ బి. బాలకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్‌తో పాటు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈటీ ఎక్సలెన్స్ తెలంగాణ 2026 6వ ఎడిషన్ అవార్డులు ప్రదానం










**తెలుగు జ్యోతి జూలై 31 హైదరాబాద్:**

వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలను సత్కరిస్తూ బృహస్పతి మరియు ఫ్రైడ్ మోటర్స్ సహకారంతో నిర్వహించిన లిఈటీ ఎక్సలెన్స్ తెలంగాణ 2026 అవార్డుల ప్రదానం కార్యక్రమం హైదరాబాద్‌లోని నోవాటెల్ లో వైభవంగా జరిగింది. పరిశ్రమలు, ఐటీ, ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, తయారీ, సేవారంగం, సామాజిక సేవ తదితర విభాగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మరియు సినీనటుడు సోను సూద్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ ప్రతినిధులు, వైద్యులు, విద్యావేత్తలు మరియు వివిధ రంగాల ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్న వ్యక్తులు, సంస్థల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఆవిష్కరణలు, నాయకత్వం, వ్యాపార నైపుణ్యం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న సంస్థలను ఈ వేదిక ద్వారా గౌరవించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న ప్రతినిధులు ఈ గుర్తింపు తమ సంస్థలకు మరింత బాధ్యతను పెంచుతుందని, భవిష్యత్తులోనూ నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని విజేతలను అభినందించారు.

## పల్లెల ప్రగతికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఎంపీడీవో బాల్ రెడ్డికి ఘన సన్మానించిన కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్‌లి




**తెలుగు జ్యోతి న్యూస్ -- షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 31:**

గ్రామీణాభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఎంపీడీవో బాల్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహించడమే కాకుండా, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి బాల్ రెడ్డి అని కొనియాడారు. సేవాభావం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసి ప్రతి ఒక్కరి అభినందనలు అందుకున్నారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో ఆయన చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, చాకలిదానిగుట్ట తాండ మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొని బాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# జ్యోతి విద్యాలయలో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

**పిల్లల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచిన కళాకృతులు**
**పిల్లల్లో నైపుణ్యం పెంచడమే తమ లక్ష్యం - ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జూలై 31:**

పిల్లల్లో దాగివున్న సృజనాత్మకత ను వెలికి తీసి వేసిన కళాకృతులు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయ హై స్కూల్ లో శుక్రవారం రోజు గ్యాన సేతు పేరుతో నిర్వహించిన ఎగ్జిబిషన్ ను విద్యాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ బాల త్రిపుర సుందరి, గీతం యూనివర్సిటీ ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఐ. వి. సుబ్బా రెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ వెంకట నాగేంద్ర కుమార్ లు ముఖ్యతిథులుగా హాజరై స్కూల్ కరస్పాండెంట్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎగ్జిబిషన్ లో విద్యార్థులు ప్రదర్శించిన కళాకృతులను వీక్షించి, విద్యార్థులతో మాట్లాడి, సైన్స్ పట్ల వారికున్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు.

**ఆకట్టుకున్న కళాకృతులు....**





విద్యార్థులు తాము నేర్చున్న తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను తమ ఆలోచనలకు పదును పెడుతూ ఒక్కో విద్యార్థి ఒక్కో కళారూపాన్ని తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. ఆధునిక సాంకేతిక, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని చక్కగా కళ్ళకు కట్టినట్లు వివరించారు. మనకు సహజసిద్ధంగా దొరికే గాలి, నీరు, నేల ఏవిధంగా మనకు ఉపయోగపడుతున్నాయి, వాటితో ఎన్ని రకాల ప్రయోజనాలున్నాయి అనే విషయాన్ని వివరించారు. ఆధునిక బ్రిడ్జిల నిర్మాణం, ఫ్యూచర్ ఇండియా, రోబోటిక్ విధానం, కళలు, వ్యవసాయం, తెలుగు,హిందీ భాషల పదబంధం, గణిత, ఫిజిక్స్ మాయాజాలం, క్రీడల ఔన్నత్యాన్ని ఇలా ఒకటేమిటి ఎన్ని రకాల ప్రయోజనాలున్నాయో అన్ని వివరించారు. టీచర్లు నేర్పిన పాఠాలకు. విద్యార్థులు చేసి చూపెట్టిన కళారూపాలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నేర్పిన చదువుకు సార్థకత చేకూరేది ఇలాంటి ఎగ్జిబిషన్ లేనని ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి తెలిపారు. చదువుతో పాటు అన్ని విధాలుగా విద్యార్థులను తీర్చి దిద్దాల్సిన బాధ్యత తన ఉపాధ్యాయులు పై ఉందని, అందుకు నిదర్శనమే ఈ ప్రదర్శనలనీ అన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు.



**బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి బాషా.**

**తెలుగు జ్యోతి న్యూస్ 31 జులై సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా కేంద్రం ,సంగారెడ్డి పట్టణంలో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వారి ఆదేశాల ప్రకారం ఈరోజు ఎమ్మార్వో కార్యాలయం ముందు భారీ ఎత్తున నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, సాయి భాష ముదిరాజ్,బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగింది. ప్రదీప్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థి భాగంగా అధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు వంశీ పాటిల్, మరియు విద్యార్థి విభాగం నాయకులు నాని, రోహిత్ గౌడ్, మహేష్ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు. మరియు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం సుమారు 8 వేల కోట్ల రూపాయల మేరకు ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉన్నది కాబట్టి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీ విద్యార్థులు మానసికంగా బాధపడుతున్నారన్నారు. అందుకని ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం....

**జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా జూలై 31 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ జగ్గయ్యపేట నియో జకవర్గం ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని శాసనసభ్యులు పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బారు కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం లో సుమారు 120 మంది జర్నలిస్టులు వివిధ మీడియా సంస్థలలో పనిచేస్తున్నారు. వీరిలో చాలామందికి సొంత గృహాలు లేవని ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మరియు ప్రభుత్వమే ఇళ్ళను నిర్మించి జర్నలిస్టులకు అందజేయాలని. గత 2019 తెలుగుదేశం పార్టీ హయాంలో టిడ్కో గృహాల దగ్గర జర్నలిస్టులకు కొంత భూమి కేటాయించడం జరిగిందని. అనంతరం అధికారంలోకి వచ్చిన వైయస్సార్ సిపి పార్టీ ఆ ఫైలు ను పక్కన పడేసిందని. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గతంలో జర్నలిస్టులకు మంజూరు చేసిన భూమి ని జర్నలిస్టులకు కేటాయించాలని కోరారు. మరియు జగ్గయ్యపేట నియోజకవర్గంలో మీడియా సమావేశాలు నిర్వహించుకోవడానికి సరైన సదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని. మీడియా పాయింట్ కు స్థలం కేటాయించి నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరారు. అంతేకాకుండా సీనియర్ జర్నలిస్టులు అందరికీ పింఛన్లు అందజేయాలని. వృత్తి రిత్య ప్రమాదాల్లో గాయపడిన జర్నలిస్టులకు వైద్య సహాయం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని. కరోనాకాలంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై స్థానుకూలంగా స్పందించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీకి కట్టుబడి ఉన్నామని. జర్నలిస్టుల సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.





ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ జగ్గయ్యపేట నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు కాకరపర్తి రమేష్. కార్యదర్శి గడ్డం రాంబాబు యాదవ్,ట్రెజరర్ యంద్రాతి రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం సూర్య ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెటికల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పొన్నా మాల్యాద్రి (వంశీ), న్యాయ సలహాదారుడు మరువాడ ఉమామహేశ్వరరావు, జర్నలిస్టులు తాళ్లూరి దుర్గారావు, పులగం రామకృష్ణ, కాకరపర్తి సోమేశ్వరరావు, మాదిరాజు సుబ్బారావు, యూనియన్ లో నూతనంగా చేరిన వత్సవాయి మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## వర్షానికి రోడ్డుపై పడ్డ చెట్లను తొలగించిన హైడ్రా అధికారులు

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రచురిది జులై 31**



నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వాసవి కాలనీ 60 అడుగుల రోడ్ లో చెట్టు కూలటంతో కాలనీవాసులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేడ శ్రీనివాసరావు హైడ్రా వారితో సంప్రదించడంతో వారు చెట్టును తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి రోడ్డుపై చెట్టు కూలిపోయిందని తెలవడంతో వెంటనే హైడ్రా అధికారులకు సమాచారం అందించడంతో వారు వచ్చి ఆ చెట్టు తొలగించడం తో రోడ్డుపై ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారని తెలిపారు వెంటనే స్పందించి చెట్టును తొలగించిన హైడ్రాధికారులకు కాలనీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# మరోసారి ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

-మొదటిపేజీ తరువాయి

చేసుకున్నారు. వారిలో ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చునని లేఖలు 20 లక్షల 493 మందికి పంపించారు. రాయితీ గడువు పలుమార్లు పొడిగించినప్పటికీ దరఖాస్తుదారుల నుంచి అంతంత మాత్రమే స్పందన వస్తోంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు రిజెక్టైతే 10 శాతం ప్రాసెసింగ్ ఛార్జీలు మినహా మిగతా 90 శాతం తిరిగి చెల్లించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇవాల్టితో గడువు ముగియడంతో ఎస్ఐఆర్ ప్రక్రియ, వర్షాలు తదితర కారణాల వల్ల పొడిగించాలని క్యూర్ పరిధిలోని కార్పొరేషన్ల కమిషనర్లు ప్రభుత్వాన్ని కోరారు.

### ఈ నేపథ్యంలో మరోసారి పొడిగింపు

గత ప్రభుత్వ హయాంలోనే ఎల్ఆర్ఎస్ పథకం ప్రకటించారు. అయితే దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 25.70 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం మార్చిలో అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు తొలుత 50% ఆ తర్వాత 25% రాయితీ ప్రకటించారు. అప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారు తాము చెల్లించాల్సిన ఫీజులో 25% మినహాయించుకొని మిగతాది చెల్లిస్తే అనుమతులిస్తారు. ఈ రాయితీ గడువును పెంచుకుంటూ వస్తున్నారు. సర్ వల్ల ఎల్ఆర్ఎస్‌పై దృష్టి పెట్టలేకపోయామని, దీన్ని మరోమారు పొడిగించాలని పలువురు అధికారులు ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరోసారి పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### 25 శాతం రాయితీతో ఓటీఎస్?

తెలంగాణలో అనధికార స్థలాల క్రమబద్ధీకరణను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీతో ఓటీఎస్?(వన్? టైమ్? సెటిల్?మెంట్)ను ప్రకటించిన సంగతి తెలిసిందే. నిజానికి గత బీఆర్?ఎస్ ప్రభుత్వం హయాంలోనే ఎల్?ఆర్?ఎస్? పథకం ప్రారంభమైంది.




పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే ఉద్దేశంతో ప్రభుత్వం గత సంవత్సరం ఫిబ్రవరిలో 25 శాతం రాయితీతో ఓటీఎస్‌ను ప్రకటించింది.

### దరఖాస్తును తిరస్కరిస్తే ఇలా

లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)లో భాగంగా దరఖాస్తును తిరస్కరిస్తే ఆ తేదీ నుంచి వారం రోజులలోగా అప్పిలేట్ కమిటీకి అప్పై చేయవచ్చని టౌన్ ప్లానింగ్ విభాగం వెల్లడించింది. దరఖాస్తుదారు తన అప్లికేషన్ ఏ స్థాయిలో ఉందో తెలుసుకొనేందుకు అధికారిక వెబ్‌సైట్ https://lrs.telangana.gov.in/layouts/0revU5XZO4JF లింకును ఓపెన్ చేసి పరిశీలించవచ్చు. ఇందులో అడిగినట్లుగా దరఖాస్తు నంబరు టైప్ చేస్తే పూర్తి వివరాలు మనకు కనిపిస్తాయి.

### పూర్తి ఫీజు చెల్లించాల్సిందే

అనధికార లేఅవుట్లలో అంటే 2020 ఆగస్టు 26కు ముందు రిజిస్ట్రేషన్ అయిన స్థలాలకు ఎల్ఆర్ఎస్ కింద ఫీజు చెల్లించి రెగ్యులరైజ్? చేసుకోవాలి. ఒక వ్యక్తి 300 గజాలకు ఆ సమయంలో రుసుం చెల్లించి ఆ తరవాత అందులో కొంత అమ్మినా సరే ఇప్పుడు మొత్తం 300 గజాలకు పూర్తి ఫీజు కట్టాల్సి వస్తోంది. నాడు రుసుం కట్టిన తరవాత కొంత అమ్మేశానని, అమ్మిన దానికి పూర్తి ఫీజు ఇప్పుడు చెల్లిస్తామంటే మాత్రం పని జరగదు.

# వర్షాలు, వరదలతో పలు చోట్ల నిలిచిన రాకపోకలు, నీటమునిగిన పంట పొలాలు

ఉత్తర తెలంగాణలో మూడోరోజు వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో వరదల తీవ్రత తగ్గింది. కానీ ఎగువ నుంచి గోదావరికి వస్తున్న వరదతో పలు చోట్ల రాకపోకలు నిలిచిపోగా వరి, పత్తి, సోయా పంటలు నీట మునిగాయి. సింగరేణి బొగ్గుగనుల్లో వర్షపు నీరు నిలిచి ఉత్పత్తి ఆగిపోయింది. ఎల్?నినో ప్రభావంతో వెలవెల బోయిన గోదావరి పరివాహక ప్రాంతం రెండ్రోజులుగా కురిసిన వర్షంతో జలకళను సంతరించుకుంది.

### పంట చేలలోకి వరద

రెండ్రోజులుగా కురిసిన వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రవహిస్తున్న నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని భీంపూర్ మండలం గుబిడి గుండా ప్రవేశించే పెన్ గంగ నది ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెటి వద్ద ప్రాణహిత నదికి వరదనీరు వచ్చి చేరుతోంది. పరివాహక ప్రాంతాలైన భీంపూర్, జైనథ్, బేలా మండలాల్లో పంట చేలలోకి వరద చేరి పత్తి, సోయా వంటి పంటలు నీట మునిగాయి. నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి జోరందుకుంది. సింగరేణి ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా స్తంభించింది.

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో పలు గనుల్లోకి వరద నీరు చేరడంతో ఉత్పత్తికి అంతరాయం కలిగింది. వరద నీరు కాలువలుగా మారడంతో భారీ వాహనాలు ఉపరితలంలోనే నిలిచిపోయాయి. పెద్దపల్లి జిల్లా కన్నాల పరిసరాల్లోని బొగ్గుబావి నుంచి మట్టి దిగువనున్న పంట పొలాల్లో చేరుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇదే విధంగా ప్రతీ ఏడాది మట్టి కొట్టుకొచ్చి పంటలు నాశనం అవుతున్నాయని రైతులు వాపోయారు.

### నిండుకుండలా చెరువులు, కుంటలు

నిజామాబాద్ జిల్లాకు ముసురు పట్టింది. డిచ్‌పల్లి, సిరికొండ, ధర్పల్లి, మోపాల్, జక్రాన్ పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం పడుతుంది. ఇప్పటికే కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు నిండుకుండను తలపిస్తున్నాయి. డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ కోణంచెరువు అలుగు పారుతోంది. ధర్పల్లి మండలంలోని వాడి, ముత్యాలమ్మ వాగులకు వరద భారీగా వస్తుంది. బోధన్ నియోజకవర్గంలోని కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతుంది. నదిలోని



శివాలయం నీటమునిగింది.

### పెద్ద చెరువుకు గండి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తాగునీటికి ఆధారమైన పెద్ద చెరువు నుంచి నీరు వెళ్లిపోవడంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెరువు మత్తడి పక్కన గట్టును కొద్దివరకు తొలగించడంతో చెరువులో ఉండాల్సిన నీరంతా పొంగిపొర్లి వాగులో కలిసిపోతోంది. చెరువులోని చేపలు సైతం బయటకు కొట్టుకుపోయాయి. పురపాలక, నీటిపారుదల అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే చెరువు ఖాళీ అవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### కూలిన పాఠశాల

వర్షాలకు సంగారెడ్డి మండలం కల్పగూర్?లోని ఉన్నత పాఠశాలలోని రికార్డు గదిలో రేకులు కూలాయి. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఘటన జరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శిథిలావస్థలో ఉన్న గదుల మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయట్లేదు

ములుగు జిల్లా వాజేడులోని పలు ఇళ్లలోకి గోదావరి వరద భారీగా చేరింది. అధికారులు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు చేపట్టగా పలువురు స్థానికులు నిరాకరించారు. ప్రతి ఏటా వరదల సమయంలో వేరే ప్రాంతాలకు తరలించడం తప్ప తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయట్లేదని బాధితులు వాపోయారు.

### వరదలో చిక్కుకున్న వారిని బయటకు చేర్చి

కొత్తగూడెం జిల్లా చర్ల వద్ద ఇసుక ర్యాంపులో చిక్కుకున్న 50మంది వ్యక్తులను అధికారుల సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇసుక కోసం వెళ్లగా ఒక్కసారిగా వరద పోటెత్తడంతో ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతోనే గోదావరి తీరంలోనే మిషన్ ఆపరేటర్లు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు ఉండిపోయారు. దీనిపై స్పందించిన అధికారులు వారిని పడవల్లో ఒడ్డుకు చేర్చారు. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో భద్రాద్రి జిల్లా పర్ణశాల వద్ద సీత వాగు ఉప్పొంగింది. ఈ ప్రవాహంతో పర్ణశాల వద్ద గల నార చీరల ప్రాంతం సీతమ్మ వారి విగ్రహం మునిగాయి. దీంతో అధికారులు భక్తులను పరిసర ప్రాంతాలకు అనుమతించట్లేదు.

# పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

### జూరాల 24 క్రస్టు గేట్ల ఎత్తివేత

### శ్రీశైలం ప్రాజెక్టులోకి 1.31 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

**ధరూరు/అచ్చంపేట:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. గురువారం రాత్రి 9 గంటల వరకు ప్రాజెక్టుకు 1.04 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు 1.22 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. కృష్ణానది వరద ప్రవాహాన్ని బట్టి ఉదయం నుంచి క్రమక్రమంగా క్రస్టు గేట్ల సంఖ్యను పెంచుతూ నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు 24 క్రస్టు గేట్లను ఎత్తి స్పిల్‌వే ద్వారా 95, 592 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా మరో 35,502 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతు న్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.01 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు పీజేపీ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు భారీ ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ప్రాజెక్టుకు జూరాల నుంచి స్పిల్‌వే, విద్యుదుత్పత్తి ద్వారా 1,31,094 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 834.40 అడుగులతో 54 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు.



## మీ పెట్టుబడులకు రక్షణ

-మొదటిపేజీ తరువాయి

విధానపరమైన స్తబ్దత లేదని.. నాయకులు ఎవరైనా, పార్టీ ఏదైనా మంచి పాలసీ తీసుకొస్తే అది కొనసాగుతోందన్నారు. ఫారూచ్యన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలనేది తమ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాలుష్యంతో ఢిల్లీ, వర్షాలతో ముంబై, ట్రాఫిక్ కష్టాలతో బెంగళూరు, ప్రకృతి వైపరీత్యాలతో చెన్నై సతమవుతున్న నేపథ్యంలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించామని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ప్రాంతాన్ని క్యూర్‌గా గుర్తించామని, ఇక్కడ సేవా రంగానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఔటర్ నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు ప్రాంతాన్ని ప్యూర్‌గా గుర్తించామని.. అక్కడ తయారీ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రీజనల్ రింగ్‌రోడ్డు వెలుపల వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు రేవంత్ వివరించారు. హైదరాబాద్ పరిధిలోని పరిశ్రమలను ప్యూర్ ప్రాంతానికి తరలిస్తామని స్పష్టం చేశారు. రేడియల్ రోడ్లు నిర్మిస్తామని.. పోర్టుకు అనుసంధానంగా రహదారులు అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నామని తెలిపారు.

### రెట్టింపు ఆదాయం..

తెలంగాణ సంస్కృతి తమకు పెద్ద ఆస్తి అని.. హైదరాబాద్‌లో అన్ని రాష్ట్రాల ప్రజలున్నారని సీఎం చెప్పారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన దానికి రెట్టింపు ఆదాయం వస్తుందన్నారు. పారిశ్రామికవేత్తలు కోరిన వసతులు కలిపస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉంటారని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి రెండు నెలలకోసారి, తాను మూడు నెలలకోసారి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. తెలంగాణను తమ సొంత ప్రాంతంగా భావించాలని సీఐఐ ప్రతినిధులకు సీఎం సూచించారు.

### డిమాండ్ ఉన్న కోర్సులే..

ఏఐ సునామీతో వైట్‌కాలర్ ఉద్యోగాలు పోతున్నందున తాము నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని చెప్పారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని.. వాటిలో శిక్షణ పొందిన వారికి 100 శాతం ఉద్యోగాలు వచ్చాయన్నారు. డిమాండ్ ఉన్న కోర్సులనే బోధిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని జీసీసీల్లో 200 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని చెప్పారు. డేటా సెంటర్లపై అమెజాన్ రూ. లక్ష కోట్లు, అదానీ రూ. 35 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నాయని వివరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, సీఐఐ ఉత్తరాది వైస్ చైర్మన్ శారదా సూరి మార్వా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు తేదీ మరోసారి పెంపు

-మొదటిపేజీ తరువాయి

ఎన్యుమరేషన్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా 3.38కోట్లకు పైగా ఓటర్లు ఉండగా ఇంకా సుమారు 60 లక్షల మంది ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించలేదు. వారిలో సుమారు 30లక్షల మంది అన్?కలెక్టెబుల్ కేటగిరీలో ఉన్నట్లు బీఎల్ఓలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి నివేదించినట్లు తెలుస్తోంది. చనిపోవడం లేదా శాశ్వతంగా మరో ప్రాంతానికి వెళ్లిపోవడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఫారాలు ఇవ్వడం లేదని గుర్తించారు. అలాంటి ఓటర్ల పేరు ముసాయిదా జాబితా నుంచి తొలగించే అవకాశం ఉంది.

తెలంగాణలో చేపట్టిన సర్ ప్రక్రియపై కీలక సమాచారం వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల ఓట్లను మళ్లీ తిరిగి వెనక్కి తీసుకునేందుకు వీలు లేని (అన్‌కలెక్టబుల్) వాటిగా పరిగణిస్తూ వాటిని తొలగించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం. సర్వే పూర్తయిన ప్రాంతాల్లో ఓటర్లకు నూరు ఎన్యూమరేషన్? పత్రాలు అందించామని, వాటిలో కొన్ని పత్రాలు సేకరించేందుకు వీలు లేకుండా ఉండటంతో వాటిని అన్?కలెక్టబుల్?గా నిర్ధారిస్తున్నట్లు అధికారులు గణాంకాలతో చూపిస్తున్నట్లు తెలిసింది.

### రెండు వారాల్లోనే 13 లక్షల నుంచి 40 లక్షలకు

అన్‌కలెక్టబుల్ జాబితాలో ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ (ఏఎస్‌డీ) కేటగిరీ కింద ఉండే ఓటర్లను చేరుస్తూ, వారి ఓట్లను తీసివేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు ఎన్నికల సంఘం(ఈసీ) అధికారులు చెబుతున్నారు. అయితే 14 రోజుల కిందట సోషల్ మీడియాలో ఎలక్షన్ కమిషన్? డ్యాష్?బోర్డు వైరల్? అయ్యింది. అందులో 13 లక్షల మంది ఓటర్లు ఏఎస్?డీ పరిధిలో అన్?కలెక్టబుల్? కింద నమోదైనట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఈ సంఖ్య రెండు వారాల్లోనే 40 లక్షలకు చేరుకోవడం గమనార్హం.

## రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ షురూ




-మొదటిపేజీ తరువాయి

కుటుంబ సభ్యులందరి పేర్లు, వయసు, కుటుంబ పెద్దతో బంధుత్వం, ఆధార్ నంబరు, చిరునామా తదితర వివరాలు ఉంటాయి. ప్రజలకు అవసరమైనప్పుడు మీ–సేవ కేంద్రాల ద్వారా కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్?ను ఇస్తారు. మీ సేవలో రెవెన్యూ సర్వీసుల విభాగంలో ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ అనే కొత్త సర్వీసు రానున్నట్లుగా తెలుస్తోంది.

### డేటా ఫ్యామిలీ రిజిస్టర్‌కు అనుసంధానం

మీ సేవ సెంటర్లు , యాప్, వాట్సప్ ద్వారా నిర్ణీత రుసుము చెల్లించి ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసిన రెండు రోజుల్లోనే సంబంధిత మండల తహసీల్దార్ రేషన్ కార్డు డేటా ఆధారంగా డిజిటల్ సైన్?తో మీ సేవ ద్వారా ధ్రువపత్రాన్ని జారీ చేస్తారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కుటుంబ సభ్యుల వివరాల కోసమేనని ఆస్తులపై హక్కులు, లీగల్ హెయిర్ నిర్ధరణకు ఉపయోగపడదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

కుటుంబ రిజిస్టర్‌లో నమోదైన వివరాలన్నీ ధ్రువపత్రంలో ఇవ్వనున్నారు. పౌర సరఫరాల శాఖ డేటాను ఫ్యామిలీ రిజిస్టర్‌కు అనుసంధానం చేయడంతో పాటు మీ సేవ ద్వారా సర్టిఫికెట్?ను జారీ చేసేందుకు అసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని ఎలక్ట్రానిక్ సేవల డెలివరీ విభాగాన్ని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. అవసరమైన వివరాలను ఈఎస్‌డీ విభాగానికి ఇవ్వాలని సివిల్? సప్లైస్?శాఖకు స్పష్టం చేసింది.

### ఎందుకోసం ఈ ఫ్యామిలీ రిజిస్ట్రేషన్

ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాల కోసం కుటుంబ వివరాల ధ్రువీకరణకు సంబంధించి ఇప్పటి వరకు సరైనటువంటి రికార్డులు లేవు. లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల కోసం వారు చెప్పిందే నమ్మాల్సిన పరిస్థితి. ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన అధికారిక సర్టిఫికెట్ పొందే అవకాశం లేదు. ఇలాంటి సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు అధికారికంగా ఫ్యామిలీ రిజిస్టర్?ను తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో ఫ్యామిలీ రిజిస్టర్ కీలకంగా మారే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, కర్ణాటక, ఉత్తరాఖండ్, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలు పలు పేర్లతో రాష్ట్ర స్థాయి కుటుంబాల డేటా బేస్?ను నిర్వహిస్తున్నాయి. ఫ్యామిలీ రిజిస్టర్ నిర్వహణ, ప్రజలకు సర్టిఫికెట్ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం రెవెన్యూ శాఖకు అప్పగించింది. ఫ్యామిలీ రిజిస్టర్, సర్టిఫికెట్ల విధి విధానాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్? కుమార్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు





**పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు.... రంగరాయ ప్రసాద్**

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 31**

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276 వ డివిజన్ తెలంగాణ స్థూపం దగ్గర ఉద్యమనేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళులు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో అర్ధరాత్రి 12 గంటల 51 నిమిషాలకు తుది శ్వాస విడవడంతో వారి మరణ వార్త వినగానే తీవ్ర దిగ్భ్రాంతులోకి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు. నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ తెలంగాణ స్థూపం దగ్గర వారి చిత్రపటానికి కన్నీటి వీడ్కోలు పలికి నివాళులర్పించిన నిజాంపేట సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రంగనాయప్రసాద్ ,మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, బిఆర్ఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాంబశివరెడ్డి, తదితర బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాలు. వారు మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్తను విని జీర్ణించుకోలేకపోతున్నామని వారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో కెసిఆర్ అడుగులో అడుగై ఉద్యమాన్ని ముందుకు సాగించారని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విద్యార్థి దశలోనే ఉద్యమాన్ని చురుకుగా నడిపించారని తెలంగాణ ఉద్యమంలో గ్రామీణ యువతను చైతన్య పరుస్తూ అనేక ర్యాలీలు ప్రచార కార్యక్రమాలలో కీలకపాత్ర పోషించారని పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సామాజిక న్యాయం కోసం పనిచేశారని ప్రజల కు ఏ కష్టం వచ్చినా వారు ముందు ఉండే వారిని తెలిపారు. ఆయన చేసిన పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తి అని వారి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఇవే మా ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి కన్నీటి వీడ్కోలు. వారు మరణించినప్పటికీ తెలంగాణ ప్రజల గుండెలలో చిరస్థాయిగా జీవించి ఉంటారని వారి సేవలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరన్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ,బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఎప్పుడు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్, చంద్రగిరి సతీష్, జలగం చంద్రయ్య, దండుగుల స్వామి, రామ నరసయ్య ,నర్సింగ్, యాదవ్, వేముల శ్రీనివాస్, కురుమూర్తి, ఆంజనేయులు, ఖాదర్, పూజారి , రాజు, కుమార్ రెడ్డి ,శివ, జయరాజు, అహమ్మద్ భాయి, మోహన్ సలీం, బాయ్ మహిళలు లలిత రెడ్డి ,అంజలీదేవి, పద్మా రెడ్డి, సుకన్య, రమాదేవి, డబల్ బెడ్ రూమ్ వాసులు శాలిని శర్మ తదితరులు పాల్గొన్నారు

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి



**బీజేపీ నాయకులు, నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ () పోకతోట సింహాచలం**

**తెలుగు జ్యోతి న్యూస్ నరసన్నపేట:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం జరగడం ఉత్తరాంధ్ర అభివృద్ధికి చారిత్రాత్మక ఘట్టమని బీజేపీ నాయకులు, నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ (బి ఎల్ ఏ-1) పోకతోట సింహాచలం అన్నారు.ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి హృదయపూర్వక స్వాగతం, సుస్వాగతంకేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజిన్ వేగంతో ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ విమానాశ్రయం ద్వారా పర్యాటక, పారిశ్రామిక, వ్యాపార రంగాలకు కొత్త ఊపు లభిస్తుందని తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు పెరిగి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన ఈ ప్రాజెక్టు సాకారం కావడం ఎన్డీఏ ప్రభుత్వాల అభివృద్ధి సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మోదీ--చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రకు మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలు, మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పోకతోట సింహాచలం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలందరూ భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని, ఈ చారిత్రాత్మక సందర్భానికి ఘన స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు.

## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ సాగిస్తున్న దారుణాలపై విదేశాంగ శాఖ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పీవోకేలో జరుగుతున్న దారుణాలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించి, పాకిస్థాన్‌ను జవాబుదారీ చేయాలని భారత్ డిమాండ్ చేసింది. పీవోకేలో శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపుతోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఆరోపించారు. పాక్ సైన్యం అణిచివేత చర్యల కారణంగా పీవోకేలో ఇప్పటికే 40మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది తీవ్రంగా గాయపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న పౌరులను పాక్ రక్షణ మంత్రి 'శత్రువులు'గా ముద్రవేయడం, అమాయక ప్రజలపై పాక్ యంత్రాంగానికి ఎంత చిన్నచూపు ఉందో బట్టబయలైందని రణధీర్ జైశ్వాల్ విమర్శించారు. పాకిస్థాన్ యంత్రాంగం ద్వారా శిక్షణ, నిధులు, ఆయుధాలు పొందిన ముజాహిద్దీన్లు ఇప్పుడు తమకే ఎదురుతిరుగుతున్నారని పాక్ ప్రధాని రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు అంగీకరించారని ఆయన చెప్పారు. "మీరు, మనమందరం చూసినట్లుగా పాకిస్థానీ ప్రభుత్వం పీఓకేలో శాంతియుత పౌరులపై క్రూరమైన బలప్రయోగాన్ని కొనసాగిస్తోంది. ఈ అణచివేత కారణంగా 40 మందికి పైగా అమాయక ప్రజలు మరణించారు. ఇంకా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. నిరసన చేస్తున్న పౌరులను పాక్? రక్షణ మంత్రి శత్రువులుగా ముద్ర వేసినప్పుడు, పీఓకేలోని అమాయక ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న సంపూర్ణ ధిక్కారం బట్టబయలైంది." అని జైస్వాల్ అన్నారు. పీఓకేలో నిర్వహిస్తున్న ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించడాన్ని ప్రతిబింబిస్తున్నాయని వీజూూ ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్? అన్నారు. అణచివేతను ఎదుర్కొంటున్న వారు ఈ హింసపై స్వతంత్ర అంతర్జాతీయ విచారణ కోరారని గుర్తు చేశారు. "అక్కడ నిర్వహించే ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వానికి అవమానకరమైన తిరస్కారంగా నిలుస్తున్నాయి. హింసాత్మక పాలనను ఎదుర్కొంటున్న ప్రజలు, అంతర్జాతీయ సంస్థలను విచారణ కోసం అభ్యర్థించారు. ఈ చట్టవిరుద్ధమైన హత్యలపై స్వతంత్ర దర్యాప్తు జరగాలి. పాకిస్థాన్ చర్యలను అంతర్జాతీయ సమాజం నిశితంగా పరిశీలించి, దాని దురాగతాలకు జవాబుదారీగా నిలబెట్టాలని మేము కోరాము." అని ఆయన అన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదంపై అక్కడి ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు రాణా సనావుల్లా ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా రణ్?ధీర్? జైస్వాల్? స్పందించారు.

## ఎస్సై ప్రవళికపై అసభ్యంగా ప్రవర్తించిన వైసీపీ నాయకులు




**జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి..**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

బూర్జ మండలం పెద్ద పేట గ్రామంలో శుక్రవారం నాడు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పర్యటనలో పలుచోట్ల వైసీపీ కార్యకర్తలు చేసిన అరాచకాలు అన్నీఇన్నీ కావు. కొత్తరోడ్డు జంక్షన్ వద్ద మహిళా ఎస్ఐ ప్రవల్లిక విధులకు ఆమదాలవలస వైసీపీ ఇంచార్జ్ రవికుమార్, ఆయన అనుచరులు ఆటంకం కలిగించారు. ఆమె చుట్టూ గుమిగూడి అసభ్యంగా ప్రవర్తించారని అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ మహిళలు దీని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇటువంటి సంఘటనలు జరిగితే తీవ్రస్థాయిలో ఎదుర్కొంటామని అన్నారు ఈ కార్యక్రమానికి మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు కడగల ఇందుమతి, మండల మహిళా కార్యదర్శి శారద, మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు మహిళలు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై వైసీపీ నేతల దురుసు ప్రవర్తన

**జనసేన పైడి మురళీ మోహన్**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**



శ్రీకాకుళం జిల్లాలో మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా డ్యూటీలో ఉన్న మహిళా ఎస్ఐ పట్ల ఆముదాలవలస వైసీపీ ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్ మరియు వాళ్ల అనుచరులు వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గమని ఆముదాలవలస జనసేన మండల అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్ పైడి మురళీ మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టాన్ని అమలు చేసే మహిళా పోలీసు అధికారిపై అనుచితంగా ప్రవర్తించడం వైసీపీ నాయకుల సంస్కారహీనతకు నిదర్శనమన్నారు.అధికారం కోల్పోయినా వైసీపీ నాయకుల్లోని అహంకారం తగ్గలేదని, మహిళల పట్ల గౌరవం లేకపోవడానికి ఈ సంఘటనే పెద్ద ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.మహిళల భద్రతకు విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.కాబట్టి మహిళా ఎస్ఐపై అనుచితంగా ప్రవర్తించిన చింతాడ రవికుమార్ సహా బాధ్యులైన వారిపై పోలీసు అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం నికి ఆయన సూచించారు చేశారు.

## రవీంద్రభారతిలో కళల కాంతుల వెల్లువ..కళారాధన ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన"గురు పూజోత్సవం--2026




**బినృత్య కళాకారుల అద్భుత ప్రదర్శనలు.. వివిధ డాన్స్ అకాడమీలకు పురస్కారాలు, పాల్గొన్న ప్రతి కళాకారుడికి ప్రశంసాపత్రాలు**
**బి పట్లూరి జయంతి ఎం.ఏ (కూచిపూడి) ఫౌండర్ ఆఫ్ కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**

**హైదరాబాద్ జులై 31 (తెలుగు జ్యోతి ప్రతినిధి)**

భారతీయ గురు-శిష్య సంప్రదాయానికి ప్రతీకగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మెయిన్ హాల్ వేదికగా నిర్వహించిన గురు పూజోత్సవం--2026 అత్యంత వైభవంగా, కళాత్మకంగా ముగిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన అనేక నృత్య అకాడమీలు, వందలాది మంది నృత్య కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రదర్శనలతోప్రేక్షకులనుమంత్రముగ్ధులను చేశారు.ఉదయం ప్రారంభమైన ఈ సాంస్కృతిక మహోత్సవం రాత్రి వరకు కళాభిమానులను అలరించింది. భరతనాట్యం, కూచిపూడి తదితర శాస్త్రీయ నృత్య రూపాలతో పాటు గురు-శిష్య పరంపర గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లు, ప్రశంసలు లభించాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. అనుగు నరసింహారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ కొడాలి అభినయ సత్యభామ ఆచార్య శ్రీ కలాకృష్ణతో పాటు పలువురు సాంస్కృతిక ప్రముఖులు, నృత్య గురువులు, సంగీత విద్వాంసులు, కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వివిధ డాన్స్ అకాడమీలకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేయగా, ప్రతి కళాకారుడికి పాల్గొన్నందుకు గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు.నృత్య గురువులను ఘనంగా సత్కరించి వారి కళాసేవను కొనియాడారు.ఈ సందర్భంగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పట్లూరి జయంతి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో గురు పూజోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన అన్ని నృత్య అకాడమీలు, గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు అందించిన సహకారం వల్లే ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు.గురు-శిష్య బంధానికి అద్దం పట్టిన ఈ మహోత్సవం కళాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సాంస్కృతిక వేడుకగా నిలిచిందని పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. రానున్న సంవత్సరాల్లో మరింత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భారతీయ శాస్త్రీయ నృత్య కళలకు విశిష్ట వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ శర్మ తదితరులు పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సు రివిజన్ వాహనం ఏర్పాటు చేసిన బిజెపి నాయకులు పద్మ ప్రసాద్




**స్పెషల్ ఇంటెన్సు రివిజన్ వాహనం ప్రారంభించిన డాక్టర్ మల్లారెడ్డి**
**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 31**

**నిజాంపేట సర్కిల్ 273 వ నిజాంపేట్ డివిజన్**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ స్పెషల్ ఇంటెన్సియల్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, ఇంటింటి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ నాయకులు పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించడానికి ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేయడం చాలా శుభసూచకమని సర్ పై అవగాహన లేని ప్రజలకు సరైన సమాచారం చేరవేయడం,ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియపై చైతన్యం కల్పించడం లక్ష్యంగా ఈ ప్రచార రథాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు ప్రసాద్ రాజు, బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి , బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అధికార ప్రతినిధి దాసి నాగరాజ్ రాష్ట్ర,జిల్లా నాయకులు విజయలక్ష్మి సుబ్బారావు ,సుమన్ రావు,రచ్చ చక్రధర్,గోపతి సురేష్,ఉదయ్ కిరణ్, నరసింహారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223